# Balyam Tirigirani Amulyam

# బాల్యం తిరిగిరాని అమూల్యం

## సాహిత్యంలో బాల్య చిత్రణ

## Portrait of Child in Literature

National Seminar on 9,10, October,2015

*Collaboration with Adikavi Nannaya University*

Rajamahendravaram

# SOUVENIR



***Organised by***

తెలుగు, ఆంగ్ల విభాగాలు

**MVN JS&RVR College of Arts and Science**

Accredited by NAAC with grade B(Score 2.78)

**Malikipuram-533253, E.G.Dt.,Andhra Pradesh**
























ISBN 978-93-5212-012-3

# బాల్యం తిరిగిరాని అమూల్యం

**పరిశోధన వ్యాస సంకలనం**

*The Portrait of Child in Literature*
సాహిత్యములో బాల్య చిత్రణ-జాతీయ సదస్సు

ISBN: 978-93-5212-012-3

Edition:2016

Price : Rs 500/-

Title: M. Srinivas
DTP: Smt.B.Durga Devi

Printed at:
Sainadh offset, Malikipuram

*Published by*

MVN JS & RVR College of Arts and Science
Affiliated to Adikavi Nannaya University, Rajamahndravaram
Re-Accredited by NAAC with grade B(Score 2.78)
Malikipuram - 533253, East Godavari Dt, A.P

| క్రమ సంఖ్య | అంశం | సమర్పకులు | పుట సంఖ్య |
|---|---|---|---|
| 44 | సాహిత్యంలో బాల్యచిత్రణ | యన్. నరసింహరాజు, | 137 |
| 45 | నా అభిప్రాయంలో బాల్య చిత్రణ | కె.వసంత, | 138-139 |
| 46 | అందమైన బాల్యానికి గాయం అయిందా? గజల్ చెప్పిన నిజాల్ | శ్రీమతి కొలిపాక అరుణ, | 140-143 |
| 47 | బాల సాహిత్య దృక్పథంలో చందమామ పత్రిక | నంబూరి నాగరాజు, | 144-146 |
| 48 | బాలసాహిత్య కథకుడిగా నరిశేపల్లి లక్ష్మీ నారాయణ | డెక్కపాటి పోసమ్మ, | 147-149 |
| 49 | సాహిత్యంలో బాల్య చిత్రణ | పి.శేష ప్రసాద్, | 150-151 |
| 50 | సామాజిక గేయాలలో - బాలల సమస్యలు -చదువు ప్రాధాన్యత | డా॥ విస్తాలి శంకరరావు, | 152-155 |
| 51 | కవుల వర్ణనలో బాల్యం | చిలుకూరి సోమయాచారి | 156-160 |
| 52 | గేయ సాహిత్యంలో బాల్య చిత్రణ | రావి సుభాకర్ ( బి.కామ్) | 161-162 |
| 53 | సాహిత్యంలో బాల్య చిత్రణ | అవధానుల మణిబాబు | 163-164 |
| 54 | కవికొండల సాహిత్యంలో బాల్యం | ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న | 165-171 |
| 55 | రావూరి భరద్వాజ బాల్య సాహిత్యం | మహ్మద్. దర్గా పాషా, | 172-173 |
| 56 | ఆధునిక కవిత్వంలో బాల్య చిత్రణ | డా.వి.రాజేశ్వర శర్మ | 174-177 |
| 57 | చిన్న పిల్లల చిన్మయానందం-శైశవ గీతి | మాకినీడి సూర్యభాస్కర్ | 178-180 |
| 58 | నన్నయ భారతంలో కురుపాండవుల బాల్య చిత్రణ | కామవరపు మల్లికార్జునరావు | 181-182 |
| 59 | ప్రాచీన సాహిత్యంలో - బాల్య చిత్రణ | డా.దొంతరాజు లక్ష్మీనరసమ్మ | 183-185 |
| 60 | సాహిత్యం - బాల్యం | దేవరకొండ శ్రీనివాస వేంకట రమణారావు | 186-187 |
| 61 | బాల్యం ఓ అద్భుత చలన చిత్రం | చక్రావధానుల రెడ్డప్ప ధవేజి | 188-192 |
| 62 | బాల్యదశను ఉత్తేజ పరిచే గీతం జానపద గేయం | యస్. యాకోబ్ | 193-195 |
| 63 | పిల్లల కథలు - సాహిత్యం | కె.వి.విద్యాసాగర్ | 196-197 |
| 64 | "సాహిత్యంలో బుడుగు" | ఆర్.రామకృష్ణంరాజు | 198-200 |
| 65 | బాల్య వర్ణనా వైభవానికి కట్టిన పట్టం- రామరాజ భూషణుని పద్యం | విల్లూరి అప్పల సత్యనారాయణ | 201-203 |

# బాల్య వర్ణనా వైభవానికి కట్టిన పట్టం- రామరాజ భూషణుని పద్యం

విల్లూరి అప్పల సత్యనారాయణ
ఆంధ్రోపన్యాసకులు,
ప్రభుత్వ డిగ్రీకళాశాల, నర్సీపట్నం

మనలో ప్రతీ ఒక్కరం బాల్య వసంతాన అంకురించి చిగురించి పూసి కాసి ఫలించిన వాళ్ళమే. రంగుల కలలాంటి బాల్యం చెదిరిపోయినా ఎన్నటికీ మరచి పోని తీపి గురుతులుగా బాల్య ఘట్టాలు అందరికీ గుర్తుండి పోతాయి. అందరమూ బాల్యలోకం నుంచి వచ్చిన వాళ్ళమే అయినా ఆ బాల్యం గురించి వివరించమంటే, వర్ణించమంటే మాటలు రాక, రాతలు లేక చూస్తుండి పోతుంటాము. కారణం బాల్యం, బాల్య స్మృతులు అనిర్వచనీయమైనవి, అనుభవైకవేద్యం అయినవి కావడమే. ఇలాంటి అనిర్వచనీయమైన అనుభవైక వేద్యమైన బాల్య విశేషణాల్ని ఎందరో మహా కవులు తమతమ రచనల్లో ఆయా సమయ సందర్భాలను బట్టి వెలువరించారు. ప్రాచీన పురాణశైవ వాఙ్మయం నుంచి ఆధునిక సాహిత్య ప్రక్రియలు అన్నింటిలోను కూడా ఎందరెందరో మహాకవులు బాల్యాన్ని చిత్రించారు.

వాళ్ళు చిత్రించిన బాల్య చిత్రణలు నాటికి నేటికి ఏనాటికి మరచిపోని మధుర ఘట్టాలై నిలిచిపోయాయి. పోతన ఆంధ్ర మహాభాగవతం - వామనావతార ఘట్టంలో వర్ణించినట్లు

"నన్ను గన్న తండ్రి ! నాపాలి దైవమా!
నా తపఃఫలంబు ! నాకుమారా !
నాడు చిన్ని వాటుగ! నా కులదీపిక
రా గదయ్య ! భాగ్య రాశివగుచు" అని తన కంటి ముందు తారాడే చిన్న వాన్ని చూసి ఏ తల్లి అనుకోదు చెప్పండి.

దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఉద్యోగంలోనో, వ్యాపారంలోనో తీరిక లేని పనులతో ఉంటూ ఉంటారు. ఉదయాన్నే ఏ అయిదు గంటలకో హడావిడిగా తమ దైనందిన జీవితాన్ని ప్రారంభించే తండ్రులు రాత్రి బాగా ఏ పొద్దో పోయకో రావచ్చు. శ్రమతో, అలసటతో, నీరసంతో వచ్చి ఏ కుర్చీలోనే కూలబడడంలోనే తమ ఆసాదీపాలు వచ్చి అమ్మతనం చట్టుకు పోతే ఎంతటి హిరణ్యకశిపుని వంటిలోనుకైనా ఏంతో సంతోషంగా ఉంటుందో ప్రహ్లాద చరిత్రలో పోతన చెప్పనే చెప్పాడు.

"అనుదిన సంతోషనములు
జనితశ్రమ తాప దుఃఖ: సంతోషనమున్
తనయుల సమభాషణములు
జనకులకు గర్ణయుగళ్ సద్భూషణముల్"

తండ్రులకు పుత్రుల సంభాషణములు ప్రతిరోజూ శ్రమించడం వలన కలిగే శ్రమ, తాపము, దుఃఖ:ములను తొలగించి శ్రవణానంకాలు (కర్ణ భూషణాలు) అన్నది పై పద్యానికి భావం, ముత్యాల హారాలు, పచ్చకర్పూరపు దట్టమైపొడి యొక్క ప్రసారమూ, మంచి గంధమూ, వెన్నెలలు సుఖానికి చల్లదనానికి, సుగంధానికి నిలయాలు, వీటికంటే కూడా తల్లిదండ్రులు తమ పిల్లల్ని కౌగిలించుకొని ఆ కౌగిలి వలన పొందే సుఖమే గొప్పదని మహాభారతంలో శకుంతల పేర్కొంటుంది.

"తాన తన నీడ నీళ్ళుల
లో నేర్పాడ జూచునట్లు లోకస్తుత త
త్సూను జనకుండు చూచి మ
హానందము పొందు నతిశయ ప్రీతి మెయిన్"

అంటుంది ఆంధ్ర మహాభారతం ఆది పర్వం నాల్గవ ఆశ్వాసంలోని నన్నయ గారి శకుంతల. "రాజా ! పురుషుడు నీళ్ళలో తన నీడను తాను స్పష్టంగా చూచుకునే విధంగా - తండ్రి కొడుకును చూచి మిక్కిలి సంతృప్తితో గొప్ప ఆనందాన్ని

పొందుతాడు" అన్నది సారాంశం. ఈ సారాంశం శకుంతల దుష్యంతుని పరంగా చెప్పినప్పటికీ తల్లిదండ్రులు ఉభయులకి ఈ సారాంశం వర్తిస్తుందన్నది నిజం.

సంతానం తల్లిదండ్రుల అనురాగ ఫలం. "ఋణానుబంధాన రూపేణా...." అని చెప్పినట్లు ఏ ఋణమో తీర్చుకోవడానికి శిశువులు తల్లి కడుపున పుడతారు.

పిల్లలు తల్లిదండ్రుల నోముల పంటలు. అనురాగ భరితమైన అన్యోన్యమైన దాంపత్యానికి ప్రతీకలు. "రామో విగ్రహవాన్ ధర్మ:" అన్నట్లు, తల్లిదండ్రుల అనురాగం, దాంపత్యం ఆకారం ధరిస్తే అది వారి సంతానంగా ప్రతి ఫలిస్తుందని చెప్పవచ్చు. అందుకే సృష్టిలోని ప్రతీ ప్రాణీ తమ సంతానంపై అమితమైన మమకారాన్ని ప్రదర్శించేది. ఈ మమకార ప్రదర్శననే 'మాతృప్రేమ' అని గొప్పగా చెప్పుకొనేది.

మాతృప్రేమ మానవులే కాదు జంతువులూ, పక్షులు కూడా ప్రదర్శించడంలో ఎవరికీ తీసిపోవనే విషయాన్ని అనేకమంది కవులు తమ రచనల్లో ప్రతిఫలించారు. వీరి భావనలన్నీ ఒక ఎత్తైతే రామరాజభూషణుడు వసు చరిత్ర మూడవ ఆశ్వాసంలో 'గిరిక బాల్య చరిత్రణ'ను వర్ణించే ఘటంలో వర్ణించే వర్ణనలు ఒక ఎత్తు. లోకంలో ఎంతో మంది పేరుకు పెద్దలైనప్పటికినీ పిల్లలపై ప్రేమను ప్రదర్శించడంలో మాత్రం గొప్పవారుగా ఉంటారు. ఈ కావ్యంలో రామరాజభూషణుడు శుక్తిమతి అనే నదిని స్త్రీగా కోలాహలుడు అనే పర్వతాన్ని పురుషుడుగా భావన చేసి వారిని గిరిక, వసుపదుడు అనే వారికి తల్లిదండ్రులుగా చేసాడు. సాధారణంగా పిల్లల్ని పెంచేటప్పుడు తల్లులు వారి వారి ఆర్థిక స్థితులను బట్టి వారి తాహతకు అనుగుణంగా పెంచుతుంటారు. ఈ క్రమంలో పేదల ప్రేమను, పెద్దల ప్రేమను మనం ఊహించుకోవచ్చు. మరి ఒక నది పిల్లల్ని మనుషుల్లా పెంచగలదో అన్నదానికి రామరాజభూషణుడు చక్కని ఊహాకల్పన చేసి ఈ ఘట్టాన్ని రచించాడు.

"జలకము లార్చి పిండు జలచ్ఛద పాళిక గప్పి తమ్మిసం
కుల దెలితేనెలుగ్గులిడి క్రొందరగల్ గదలించు కల్వ తో
ట్టలల గుమారు గూటున ఘటించి భజించు నదీలలామ కొ
మల కుముదా గాతోలికుల మంజు రవంబునా జోల వాడుచున్"

నది (శుక్తిమతి) పిల్లల్ని పెంచింది అంతే అది మనకు నమ్మశక్యంగా ఉండదు. అసాధ్యంగా అనిపిస్తుంది. ఆ అసాధ్యాన్ని రామరాజభూషణుడు ఎలా సుసాధ్యంచేసాడో పై పద్యం నిరూపిస్తుంది. శుక్తిమతి తన కుమారుడైన వసుపదుని, కుమార్తెయైన గిరికకు స్నానములు(జలకములు) చేయించిందన్నాడు. నది తనలోనే ఉన్న నీటితో స్నానం చేయించిందంటే వింతేమిటిలే అనిపించవచ్చు. లోకంలో తల్లిలందరూ ఇలాగే స్నానం చేయిస్తారు మరి. ఆ తరువాతో- రాజుల పిల్లలు కాబట్టి వారికి ఏమైనా మెత్తనైన వస్త్రాలతో శరీరాన్ని ఒత్తి నీరింకిపోయేలా చేసి గుడ్డలతో చుడతారు. మరి శుక్తిమతి ఈ కార్యాన్ని ఎలా చేసి ఉంటుందన్నదానికి (పొండు జలచ్ఛద పాళిక గప్పి) తెల్లని తామర పూల రేకులతో ఒత్తి కప్పిందన్నాడు. నదిలో తామరలు ఎక్కువగా ఉంటాయి కదా కోమలంగా ఉన్న ఆ తామర పూరేకులు ముందు ఎంతటి ఐశ్వర్యవంతుల మెత్తని వస్త్రాలు దిగదుడుపే కదా. అందుకే అలాంటి తామర పూరేకులతో ఒత్తి వారి శరీరాన్ని చుట్టిందని వర్ణించాడు. సరే పెళ్ళాలకు స్నానం చేయించాం. పొత్తిళ్ళలోని పిల్లలకు మెత్తని గుడ్డలు చుట్టాము అని అనుకుంటే విషయం అక్కడితో అయిపోదు కదా! (వాళ్ళకు ఉగ్గు పెట్టాలి) తల్లి పాల ద్వారా పిల్లలకు వచ్చిన కఫం, దగ్గు వంటివి పోవడానికి ప్రత్యేకంగా ఉగ్గుగిన్నెలు తయారు చేసి వాటిలో ఆయా ఔషదాలను అంటే కరక్కాయ, ఇండుపిక్క వంటి వాటిని తల్లి పాలతో నూరి అలా నూరిన దానిని ఉగ్గు గిన్నెలలో వేసి పిల్లలకు పట్టాలి. ఇవన్నీ ప్రస్తుతతరం వారికి అర్థం కాకుండానూ వింతగానూ అనిపించించవచ్చు. కాని ఆంధ్రదేశంలో నిన్నటి తరం వరకూ ప్రతీ తల్లి చేసిన పనే ఇది. మరి ఇలాంటి 'ఉగ్గు'ను శుక్తిమతి నది తన పిల్లలకు ఎలా పట్టిందట! (తుమ్మి సంకుల డెలి తేనెలుగ్గిలిడి) తామర పూవులు అనే శంకుపాత్రలలోనే స్వచ్ఛమైన తేనెల్ని ఉగ్గుగా పెట్టిందన్నాడు. సడిలోనే కోకొల్లలుగా తామరపూలుండడం, అవి కూడా ఒక రకమైన శంఖుపాత్ర (ఉగ్గు గిన్నె) పై ఆ పూలలోని మకరందమే ఉగ్గుగా పట్టడం ఎంత గొప్ప కల్పనా. ఒక రకంగా ఖఫాన్ని, దగ్గుని నివారించడానికి ఇప్పటికీ తేనెను ఔషదంగా వాడుతున్న విషయం స్ఫురణకు తెచ్చుకుంటే రామరాజభూషణుని ఔచిత్యాన్ని ప్రశ్నించకుండా ఉండలేం.

ఉగ్గు పట్టిన తర్వాత కార్యక్రమం పిల్లలను ఉయ్యాలల్లో వేయడం. ఇలా ఉయ్యాలలో వేయడం, ఉయ్యాలలో ఊపడం ఆయా తల్లుల ఆర్థిక పరిస్థితులను అనుసరించి ఉండటం అన్నది మనం ఎక్కడ చేసేది. మరి శుక్తిమతి నది తన పిల్లలను ఏ ఉయ్యాలలో వేసింది. ఆ ఉయ్యాలలను ఎలా ఊపింది అని ప్రశ్నించుకుంటే (క్రోందరగల్ గదలించు కల్వ తొట్టలలన్) క్రొత్త తరంగాలు కదిలించే కలువ పూల తొట్టెలలో వేసి ఊపిందన్నాడు. కలిగిన వారి ఇళ్ళల్లో పిల్లలను సాకడానికి ప్రత్యేకంగా దారులు ఉంటాయి. శుక్తిమతి కూడా రత్నగర్భ కాబట్టి ఆమె తనంతట తానుగా తన పిల్లల ఉయ్యాలలను ఊపేలా చేసింది.

సరే ఎంతలా ఉయ్యాలలను ఊపినా ఒక పట్టాన నిద్రపోతారా చిన్నపిల్లలు. వాళ్ళకి కమ్మని జోన పాడాలి. అలా జోల పాడితేనే గాని నిద్రపోరు పిల్లలు. ఒకప్పుడు తల్లులు చక్కగా జోల పాటలు నేర్చుకొని జోల పాడి. పిల్లలని నిద్రపుచ్చే వారు. ఇప్పుడా పనిని ఏ ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకో అప్పగించే వారనుకోండి అది వేరే విషయం. మరి శుక్తిమతి నది ఎలా పిల్లలకు జోల ఏర్పాట్లు చేసిందంటే (కోమల కుముదా గాతోలికుల మంజు రవంబునా జోల వాడుచున్) తెల్లని కలువపూలలోని మకరందాన్ని తాగడానికి వచ్చిన తుమ్మెదల ఝుంకారాల్నే జోల పాటగా పాడి తన పిల్లను శుక్తిమతి నిద్ర పుచ్చిందని వర్ణించాడు.

సాధారణంగా చూచే కళ్ళకు ప్రవహిస్తున్న నది. నదిలో రకరకాల పూలు- ముఖ్యంగా కలువలు, తామరలు, వీటిలోని మకరందాన్ని త్రాగడానికి వచ్చే తుమ్మెదలు, అలా వచ్చిన తుమ్మెదలు చేసే ఝుంకార ధ్వనులు ఇవి మాత్రమే కనిపిస్తాయి. కాని సమర్థుడైన కవి తను చెప్పదలచుకున్న విషయానికి వీటిని ఉపలంబకాలుగా ఉపయోగించుకొని నేర్పుగా ఎలా వర్ణించవచ్చో రామరాజభూషణుడు ఈ పద్యంలో నిరూపించాడు.

శ్లేషయమక చక్రవర్తిగా వర్ణనా వైభవానికి నిదర్శనంగానే లేచాడు.

***